అధ్యయనం అధ్యాపనం ఆచరణ

# తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (TUTF)

## రిజిస్ట్రేషన్ నెం. 501/2011

## వరంగల్ జిల్లా శాఖ


కొయ్యడ గుంశావళి
అధ్యక్షులు (94419 29933)

రావుల వెంకటేశ్వర్లు
ప్రధాన కార్యధర్శి (9666077887)


లేఖ సంఖ్య ।  తేది ।

శ్రీ ........................................................................................ గారికి.

తేది: 02-11-2014 రోజు తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్, వరంగల్ జిల్లా మహాసభ జిల్లా అధ్యక్షులు, శ్రీ రావుల వెంకటేశ్వర్లు గారి అధ్యక్షతన జరిగినది. ఈ సంధర్భముగా జరిగిన జిల్లా కమిటీ ఎన్నికలకు రాష్ట్ర ప్రధాన కార్యధర్శి మల్లా రెడ్డి ఎన్నికల అధికారిగాను, జె .కైలాసం రాష్ట్ర ఆర్థిక కార్యధర్శి పరిశీలకులుగా హాజరైనారు

మిత్రులారా! ఈ రోజు విద్యారంగం పూర్తిగా కార్పోరేటు వ్యవస్థ ఆదిపత్యంలో ఉంది.దీనిని నివారించడానికి (టి.ఆర్.యస్)తెలంగాణ ప్రభుత్వం ఉధ్యమకాలంలో ఇచ్చిన హామీని కెజి నుండి పిజి వరకు ఉచిత విద్యనాణ్యమైన విద్య అందివ్వాలి అనే మాటను TUTF గుర్తు చేస్తున్నది.ప్రపంచీకరణ నేపద్యంలో నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలను పెంచడానికి పని నాణ్యతను పెంచడానికి మరియు పని శ్రమను విభజించి మానవ వనరులతో కూడిన శక్తిని తెలంగాణ రాష్ట్ర పునర్ నిర్మానానికి ఉపయోగించడానికి అనేక రంగాలలో విద్య ఉపాధి అవకాశాలను అన్వేషించవలసిన అవసరం ఉందని అభిప్రాయపడుతున్నది. తదనుగుణంగా గ్రాడ్యుయేటు స్థాయిలో శిక్షణ ఇయ్యవలసిన ఆవశ్యకతను TUTF గుర్తు చేస్తున్నది.

TUTF ఆవిర్భావం చారిత్రక అవసరంగా భావించి సకల జనుల సమ్మెలో ఉపాధ్యాయ ఉధ్యోగ వర్గాల నుంచి పొందిన స్పూర్తితో మరియు తెలంగాణ ప్రజల ఆకాంక్ష అయిన తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతను గుర్తించి సమైక్యవాదనుండి విడివడి TUTFప్రజల పక్షం వహించి తెలంగాణ సాధించుటలో TUTFపాత్ర ఉందని చెప్పుటలోను, తెలంగాణ సంఘాలలోTUTFచాలా ముందున్నది అని సగర్వంగా చెప్పుకునుట అతియేశక్తికాదు. విద్యావంతులుగా తెలంగాణ ప్రజల ఆకాంక్ష అయిన ' తెలంగాణ రాష్ట్ర'ఏర్పాటులో ముందున్న మనం రేపటి బంగారు మనం తెలంగాణ కొరకు విద్యారంగాన్ని బలోపేతంచేసి పరిస్థితులను చక్కద్దిడానికి (టి.ఆర్.యస్)తెలంగాణ ప్రభుత్వం ఉధ్యమకాలంలో ఇచ్చిన హామీలను ఇతర సంఘాలతో కలిసి కృషి చేయవలసిన ఆవశ్యకతను TUTF గుర్తు చేస్తున్నది.

ఉపాధ్యాయుల సమస్యలను మరియు విద్యారంగం అభివృద్దికొరకు 1.కెజి నుండి పిజి వరకు ఉచిత విధ్యనాణ్యమైన విధ్య అందివ్వాలి.2.కామన్ సర్వీసు రూల్సు అమలు చేయాలి.3. పిఆర్సిలో 60శాతం పిట్‌మెంట్ ఇవ్వాలి.4. విధ్యారంగంలో అన్ని రంగాలవారికి ప్రమోషన్లు ఇవ్వాలి.5. రేషనైజేషన్లలో పాఠశాలలు మూయకుండ 20 విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడు ఉండేలా ఉత్తర్వులు ఇవ్వాలి. 6. 398/- ఉపాధ్యాయులకు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలి 7. ఉ॥9గంటలకే పాఠశాలలు ప్రారంభిస్తున్నందున విద్యార్థులకు అల్పాహారం ఇవ్వాలి.

జిల్లా మహాసభ అనంతరం జరిగిన ఎన్నికలలో ఈ క్రింది జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగినది.

1. అధ్యక్షులు: శ్రీ కొయ్యడ గుంశావళి.2. సహఅధ్యక్షులు:శ్రీ ఎ.భీమా 3. ప్రధాన కార్యధర్శి: శ్రీ రావుల వెంకటేశ్వర్లు 4.సంయుక్త కార్యధర్శి: శ్రీ యం.రవి 5. ఆర్థిక కార్యధర్శి : శ్రీ యన్.భగవాన్ రెడ్డి 6. కార్యధర్శులు:1. శ్రీ బోడ నరేందర్ 2. శ్రీ యం.వీరయ్య 3. శ్రీ కె.రాజమౌళి 4. శ్రీ జె.లకుపతి 5. శ్రీ పి. భాస్కర్ 6.జె. లచ్చిరాం గారలు మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా 1. బుర్ర రమేష్. 2. డి.కిషన్ నాయక్. 3.నీలం స్వామి. 4. రేణికుంట్ల మురళి ఎన్నికైనారు

పైన ప్రకటించిన జిల్లా కార్యవర్గం **తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్** తరపున ప్రాతినిధ్యం నిర్వహిస్తుందని ప్రకటించుచున్నాము.

అధ్యక్షులు
కొయ్యడ గుంశావళి

ప్రధాన కార్యధర్శి
రావుల వెంకటేశ్వర్లు